

# కృత్యపత్రాలు

# ప్రాథమిక స్థాయి

## లెవల్-1 & 2

4వ తరగతి – పరిసరాల విజ్ఞానం
(తెలుగు మాధ్యమం)



# పరిసరాల విజ్ఞానం – కృత్యపత్రాలు

## 4వ తరగతి

**లెవల్ - 1**

**1) సంసిద్ధతా కార్యక్రమం**

**మరియు**

**లెవల్ -2**

**2) విద్యా సంవత్సరం 2020-21**

| | |
|---|---|
| పాఠం 1 | : కుటుంబ వ్యవస్థ - మార్పులు |
| పాఠం 2 | : ఆటలు - నియమాలు |
| పాఠం 3 | : రకరకాల జంతువులు |
| పాఠం 4 | : జంతువుల జీవనవిధానం, జీవవైవిధ్యం |

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

## కృతజ్ఞతలు

తెలంగాణ రాష్ట్రంలో లాక్‌డౌన్ కొనసాగుతున్న సమయంలో విద్యార్థులకు లబ్ధి చేకూర్చడానికి రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ 2 నుండి 10వ తరగతి వరకు అన్ని సబ్జక్టులలో కృత్యపత్రాలను రూపొందించింది. వీటి రూపకల్పన కోసం ప్రోత్సహించిన **రాష్ట్ర విద్యాశాఖామాత్యులు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారికి; దిశానిర్దేశం చేసిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ శ్రీమతి చిత్రారామచంద్రన్ ఐ.ఏ.ఎస్. గారికి; పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, శ్రీమతి ఏ. శ్రీదేవసేన గారికి** ప్రత్యేక ధన్యవాదాలు.

అలాగే వీటి రూపకల్పన కోసం సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ విధానాల ద్వారా ఎప్పటికప్పుడు చర్చించి కృత్యపత్రాలను రూపొందించిన విషయనిపుణులకు, ఎడిటింగ్ చేసిన సభ్యులకు మరియు వీటిని అందంగా డి.టి.పి., లే అవుట్ & డిజైన్ చేసిన డి.టి.పి. ఆపరేటర్లకు రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు.

ఆగస్టు, 2020 **సంచాలకులు,**

హైదరాబాదు. ఎస్.సి.ఇ.ఆర్.టి, తెలంగాణ

# అభివృద్ధి కమిటీ

## ఛైర్ పర్సన్ :

**శ్రీమతి బి. శేషు కుమారి, డైరెక్టర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.**

**సబ్జెక్టు ఇన్-ఛార్జిస్**

శ్రీ కె. ఉపేందర్ రావు, ఎం.పి.పి.ఎస్., పీర్యాతండా, తుర్కపల్లి, యాదాద్రి భువనగిరి.

**సభ్యులు**

శ్రీ కె. బాలాజి,  ఎం.పి.పి.ఎస్., కొండాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి.

శ్రీ ఎ. మహేందర్ రెడ్డి, ఎం.పి.పి.ఎస్., నల్లగండ్ల, శేరిలింగంపల్లి, రంగారెడ్డి.

శ్రీ జి. శ్రీనివాస్, ఎం.పి.పి.ఎస్., గచ్చిబౌలి, శేరలింగంపల్లి, రంగారెడ్డి.

శ్రీ డి. కిషన్ రావు, ఎం.పి.పి.ఎస్., ముత్యాలగూడెం, కూసుమంచి, ఖమ్మం.

శ్రీ టి. వెంకన్న, ఎం.పి.పి.ఎస్., యానోజిగూడెం, యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి.

**సమన్వయకర్తలు**

ప్రొఫెసర్ తహసీన్ సుల్తాన, హెడ్, సి&టి డిపార్టుమెంట్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

శ్రీమతి కరుణశ్రీ, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

**సంపాదకులు**

శ్రీ కె. ఉపేందర్ రావు, ఎం.పి.పి.ఎస్., పీర్యాతండా, తుర్కపల్లి, యాదాద్రి భువనగిరి.

శ్రీ కె. బాలాజి,  ఎం.పి.పి.ఎస్., కొండాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి.

శ్రీమతి కరుణశ్రీ, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

**టెక్నికల్ సపోర్ట్**

శ్రీ దార కన్నయ్య, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

# పరిసరాల విజ్ఞానం - 4వ తరగతి

## (3వ తరగతి భావనలు)

## లెవల్ 1

## విషయసూచిక


| క్ర. సం. | పాఠం పేరు | అంశం | పేజి |
|---|---|---|---|
| 1 | కుటుంబం | కుటుంబ చరిత్ర | 1 |
| 2 | ఎవరేం పని చేస్తారు? | రకరకాల పనులు | 4 |
| 3 | ఆడుకుందాం | ఆటలు - రకాలు | 7 |
| 4 | జంతువులు, వాటి నివాసాలు | నీటిలో, నేలపై నివసించు జీవుల వర్గీకరణ | 10 |
| 5 | మన చుట్టూ ఉన్న మొక్కలు | రకరకాల మొక్కలు | 14 |
| 6 | ఆకులతో అనుబంధం | రంగు రంగుల ఆకులు | 17 |
| 7 | మనం ఏమేమి తింటాం | ఆహారం ఎందుకు తినాలి? | 20 |
| 8 | ఆహారపు అలవాట్లు | వివిధ ప్రాంతాల ఆహారపు అలవాట్లు | 23 |
| 9 | మన గ్రామం | గ్రామం | 26 |
| 10 | రకరకాల ఇళ్ళు | ఇల్లు అవసరం | 29 |
| 11 | శుభ్రమైన ఇల్లే అందమైన ఇల్లు | ఇళ్ళు – అలంకరణ | 32 |
| 12 | మట్టితో చేసిన మాణిక్యాలు | కుండలు, మట్టి పాత్రలు | 36 |
| 13 | రంగురంగుల బట్టలు | దుస్తులలో వైవిధ్యం | 38 |
| 14 | ఏవేవి ఎక్కడెక్కడ? | పటాలను అర్థం చేసుకోవడం | 41 |
| 15 | నీరు – మన అవసరాలు | నీటి వనరులు | 44 |
| 16 | ఊరికి పోదాం | ప్రయాణం | 47 |

# పరిసరాల విజ్ఞానం - 4వ తరగతి

## విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

### విషయసూచిక


| క్ర.సం. | పాఠం పేరు | అంశం | పేజి |
|---|---|---|---|
| 1 | కుటుంబ వ్యవస్థ - మార్పులు | 1. కుటుంబంలో కొత్త సభ్యులు చేరడం – పెళ్ళి – కుటుంబంలో వచ్చే మార్పులు | 1 |
| | | 2. కొత్త ప్రదేశాలకు వెళ్ళడం – కుటుంబాలు నాడు–నేడు–రేపు | 4 |
| | | 3. కుటుంబ జీవనం – గృహోపకరణాల వినియోగం | 7 |
| 2 | ఆటలు - నియమాలు | 4. ఆటలు – నియమాలు | 10 |
| | | 5. నియమాలు ఎందుకు? | 14 |
| | | 6. ఎవరైనా ఆటలు ఆడవచ్చా? - క్రీడాస్ఫూర్తి | 17 |
| 3 | రకరకాల జంతువులు | 7. ఏ జంతువు చెవులు దేనికి ఉన్నాయి ? | 21 |
| | | 8. ఏ చర్మము దేనిది | 25 |
| | | 9. జంతువులు – ఉపయోగాలు | 30 |
| 4 | జంతువుల జీవనవిధానం, జీవవైవిధ్యం | 10. జంతువుల జీవన విధానం | 33 |
| | | 11. పక్షులు – గూళ్ళు | 36 |
| | | 12. కీటకాలు- సామూహిక జీవనం | 40 |
| | | 13. జీవవైవిధ్యం | 43 |

## లెవల్ - 1

# సంసిద్ధతా కార్యక్రమం

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

## సంసిద్ధతా కార్యక్రమం

4వ తరగతి

విషయము: పరిసరాల విజ్ఞానము

పాఠం పేరు (1) : కుటుంబం

కృత్య పత్రము: 1

అంశం/ భావన: కుటుంబ చరిత్ర

---

**కీలకభావనలు**

1) కుటుంబ చరిత్ర

2) కుటుంబాల రకాలు

**అభ్యసన ఫలితాలు**

1) కుటుంబం అంటే ఏమిటో వివరిస్తారు.

2) కుటుంబాలలోని రకాలను తెలుసుకుంటారు.

3) వృద్ధులు, ప్రత్యేక అవసరాలు గల వారిని గౌరవిస్తారు, సాయం చేస్తారు.

**సంక్షిప్త సారాంశము**

అమ్మ, నాన్న మరియు పిల్లలు ఉండేదాన్ని కుటుంబం అంటారు. అన్ని కుటుంబాలు ఒకేలా ఉండవు. కొన్ని కుటుంబాలలో అమ్మ, నాన్నతో పాటు తాతయ్య, నానమ్మ కూడా ఉంటారు. సాదారణంగా పిల్లలు కుటుంబంలోని వ్యక్తులను పోలి ఉంటారు. కుటుంబంలోని వ్యక్తుల స్వభావాలు బిన్నంగా ఉంటాయి. కుటుంబసభ్యులు కొన్ని కారణాల వల్ల వేరుగా ఉండాల్సి వస్తుంది. ప్రతి కుటుంబానికి వంశం, ఇంటిపేరు ఉంటాయి. కుటుంబసభ్యుల సంఖ్య ఆదారంగా కుటుంబ రకం నిర్ణయించబడుతుంది. ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి, వృద్దులకు అవసరం అయిన సహాయ సహకారాలు అందించాలి.

1) చిత్రాన్ని పరిశీలించండి, చిత్రంలోని కుటుంబ సభ్యులతో మీ కుటుంబ సభ్యులను పోల్చండి, రాయండి.



---


---

---

---

---

2) మీ కుటుంబ వివరాలు రాయండి.




3) జతపరచండి.

| | |
|---|---|
| 1) నాన్న తమ్ముడు | చిన్నమ్మ |
| 2) అమ్మ తమ్ముడు | తమ్ముడు |
| 3) నాన్న తండ్రి | చిన్నాన్న |
| 4) చిన్నాన్న కొడుకు | మామయ్య |
| 5) అత్తమ్మ భర్త | తాత |

4) ఈ చిత్రాన్ని చూసి చెప్పండి/ రాయండి.





1) అబ్బాయి కర్రతో ఎందుకు నడుస్తున్నాడు?

---

---

2) అవ్వ చేతిలో కర్ర ఎందుకు ఉంది?

---

---

5) చిత్రంలోని వస్తువులు ఎవరికి ఉపయోగకరంగా ఉంటాయి?







__________________ ______________________ ____________________

6) మీది ఏరకమైన ముఖం ( ✓ ) చేయండి



# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

## సంసిద్ధతా కార్యక్రమం

4వ తరగతి　　　　　　　　　　　　　　విషయము: పరిసరాల విజ్ఞానము

పాఠం పేరు: (2) ఎవరేం పని చేస్తారు　　　　　　　కృత్య పత్రము: 2

అంశం/ భావన: రకరకాలు పనులు

**కీలక భావనలు:**

1) రకరకాల పనులు
2) వృత్తులు


**అభ్యసన ఫలితాలు:**

1) వివిధ రకాల పనులను వివరిస్తారు.
2) వృత్తుల గురించి తెలుసుకొని అభినందిస్తారు.
3) పెద్దలు బయట చేసే పనులకు వచ్చు ఆదాయం గురించి తెలుసుకుంటారు.

**సంక్షిప్త సారాంశం:**

కుటుంబంలో ప్రతిరోజు వివిధ పనులు చేసుకుంటాము కదా! మరి ఆ పనులన్నీ అమ్మా లేదా నాన్న మాత్రమే చేస్తారా? కుటుంబంలోని పనులన్నీ అందరం కలిసి చేసుకుంటాము. అలా మన కుటుంబ అవసరాలు తీర్చుకుంటాము. అదేవిధంగా బట్టలు కుట్టడం, నీళ్ళు నిలువ చేసుకోవడానికి పాత్రలు, పెరిగిన జుట్టు కత్తిరించుకోవడం లాంటి అవసరాలు కూడా ఉంటాయి. ఈ అవసరాలు ఆయా పనులలో ఉండే వారు చేసుకుంటారు. మన గ్రామములో వివిధ వృత్తుల వారు కుండలు చేయువారు, బట్టలు కుట్టు వారు జుట్టు కత్తిరించే వారు ఉన్నారు కదా! వారి వృత్తికి అవసరమగు పనిముట్లు వాడుతారు.

1) చిత్రాన్ని పరిశీలించండి. ఎవరేం చేస్తున్నారో రాయండి.




అ) నాన్న చేస్తున్న పని ---------------------------

ఆ) చెట్లకు ఎవరు నీరు పోస్తున్నారు -------------------

ఇ) అక్క ఏమి చేస్తున్నది ---------------------------

2) మీ ఇంట్లో వాడే వస్తువులకు సున్నా చుట్టండి.











3) మీ ఇంట్లో ఎవరేం పని చేస్తారో చూపే గడులలో టిక్ చేయండి.

| | వంట చేయడం | పొలం పనులు | నాగలి దున్నడం | ట్రాక్టర్ నడపటం | కూరగాయలు కోయడం | సరుకులు తేవడం |
|---|---|---|---|---|---|---|
| అమ్మ చేసే పనులు | | | | | | |
| నాన్న చేసే పనులు | | | | | | |
| అందరు చేసే పనులు | | | | | | |

4) డాక్టరు, రైతు వాడే ఏదైనా ఒక పరికరం బొమ్మ గీయండి.

| డాక్టరు ఉపయోగించే పనిముట్టు | రైతు ఉపయోగించే పనిముట్టు |
|---|---|
| | |

5) క్రింది చిత్రాన్ని పరిశీలించండి. మొదటి బాక్స్‌లో ఉన్న వృత్తులవారు ఉపయోగిస్తున్న వస్తువులను రెండవ బాక్స్‌లో ఉన్న చిత్రాలకు సున్నా చుట్టండి.



(A) (B)

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

# సంసిద్ధతా కార్యక్రమం

4వ తరగతి | విషయము: పరిసరాల విజ్ఞానము

పాఠం పేరు: (3) ఆడుకుందాం | కృత్య పత్రము: 3

అంశం/ భావన: ఆటలు–రకాలు

---

**కీలకభావనలు:**

1) ఆటలు–రకాలు
2) ఆటవస్తువులు
3) ఆటల నియమాలు

**అభ్యసన ఫలితాలు**

1) ఆటల రకాలను వివరిస్తారు.
2) ఆటల నియమాలు తెలుసుకొని ప్రశ్నిస్తారు.
3) ప్రస్తుత ఆటలను గతంలోని ఆటలతో పోల్చుతారు.

**సంక్షిప్త సారాంశం :**

ఆటలు ఆడడం వలన ఆనందం కలుగుతుంది. శరీరానికి వ్యాయామం అవుతుంది. ఆరోగ్యంగా ఉంటాము ఆటల్లో ఇద్దరు ఆడేవి, నలుగురు ఆడేవి మరియు ఎక్కువ మంది కలిసి ఆడే ఆటలుంటాయి. కొన్ని ఆటలు ఇళ్ళలోను, కొన్ని ఆటలు ఆరుబయట ఆడే ఆటలుంటాయి. ఆటలు ఆడటానికి కొన్ని నియమాలుంటాయి. కొన్ని ఆటలు ఆడటానికి ఆట వస్తువులు అవసరం, కాని కబడ్డి, రన్నింగ్ లాంటి ఆటలు ఆడడానికి ఎలాంటి ఆట వస్తువులు అవసరము ఉండవు. ఆటల్లో గెలిచినా, ఓడినా ఒకే విధంగా స్వీకరించాలి.

**1) చిత్రంలో పిల్లలు ఏయే ఆటలు ఆడుతున్నారు? అందులో మీరు ఆడే ఆటలు ఏవి?**



అ) ------------------------------------------------------------------------------------

ఆ) ------------------------------------------------------------------------------------

ఇ) ------------------------------------------------------------------------------------

**2) చిత్రాలను చూసి అవి ఇంటిలో/ ఆరుబయట ఆడేవిగా గుర్తించి రాయండి.**


   

| | | | | |
|---|---|---|---|---|
| ఆట పేరు | | | | |
| ఆడే స్థలం | | | | |

**3) చిత్రాలను పరిశీలించి ఆటవస్తువులు అవసరం లేని ఆటల కింద గీత గీయండి.**

**4. జతపరచండి.**

 క్రికెట్ ఆట

 రింగ్ బాల్ ఆట

 ఫుట్‌బాల్ ఆట

 చెస్ ఆట

5) ఏదైనా ఒక ఆటవస్తువు బొమ్మ గీయండి.

6) ఆటలు ఎందుకు ఆడాలి చెప్పండి, రాయండి.

--------------------------------------------------------------------

--------------------------------------------------------------------

--------------------------------------------------------------------

--------------------------------------------------------------------

--------------------------------------------------------------------

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

# సంసిద్ధతా కార్యక్రమం

4వ తరగతి | విషయము: పరిసరాల విజ్ఞానము

పాఠం పేరు: (4) జంతువులు, వాటి నివాసాలు | కృత్య పత్రము: 4

అంశం/ భావన: నీటిలో, నేలపై నివసించు జంతువుల వర్గీకరణ

---

**కీలకభావనలు:**

1) నీటిలో, నేలపై నివసించు జంతువుల వర్గీకరణ
2) జంతువుల నివాసాలు
3) వలస పక్షులు


**అభ్యసన ఫలితాలు:**

1) జంతువుల నివాసాలను వివరించ గలుగుతారు.
2) ఇంట్లో పెంచుకునే జంతువుల వివరాలను పట్టికలో రాయగలుగుతారు.
3) పక్షుల గూళ్ల వలస విధానం తెలుసుకోవడానికి ప్రశ్నించగలుగుతారు.

**సంక్షిప్త సారాంశం:**

జంతువులు నేలమీద, నీటిలోను, చెట్లమీద మరియు నేలలోపల బొరియలలో నివసిస్తాయి. కొన్ని జంతువులను ఇళ్ళలో పెంచుకుంటారు. వాటిని పెంపుడు జంతువులు అంటారు. పక్షులు చెట్లమీద గూళ్ళు కట్టుకుంటాయి. జంతువులు మరియు పక్షులు ఒకచోటనుండి మరొక చోటుకు వెళ్ళడానికి నడుస్తూ వెళతాయి. కొన్ని పాకుతూ వెళతాయి. పక్షులు ఆహారంకోసం అనుకూల పరిసరాలకోసం వలసపోతాయి. ఇలాంటి పక్షులను 'వలస పక్షులు' అంటారు. జంతువుల పట్ల దయ చూపాలి. వాటికి కావలసిన ఆహారం నీరు ఇవ్వాలి. వాటిని సంరక్షించాలి. నిలువ ఉన్న నీటిలో దోమలు పెరుగుతాయి. పరిశుభ్రమైన పరిసరాలలో ఈగలు, దోమలు ఉంటాయి. కాబట్టి మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

**1) క్రింది చిత్రాన్ని చూసి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**



అ) ఈ చిత్రంలో ఏఏ జంతువులు, పక్షులు ఉన్నాయి?


ఆ) మీ చుట్టుపక్కల మీరు ఏఏ జంతువులను, పక్షులను చూశారు?

ఇ) మీ ఇంట్లో ఏమైనా జంతువులను పెంచుకుంటున్నారా?


**2) క్రింది జంతువులు ఎక్కడ నివసిస్తాయో రాయండి.**

| జంతువు పేరు | నివాసం |
|---|---|
| కోతి | |
| మేక | |
| నక్క | |
| కందేలు | |
| తాబేలు | |

**3) కింది వాటిలో ఇండ్లలో పెంచుకునే జంతువుల బొమ్మలకు రంగులు వేయండి.**



4) ఈ చిత్రంలో ఏ భాగం ఏ జంతువుదో రాయండి.



1) తల -------- ఏనుగు

2) తోక --------

3) కాళ్ళు --------

4) కొమ్ములు --------

5) చెవులు --------

5) ఈ క్రింది చిత్రాన్ని గమనించి పట్టికను పూరించండి.



| ఎగిరే జంతువులు | పాకే జంతువులు | గెంతే జంతువులు |
|---|---|---|
| | | |

**6) జంతువులు వాటి నివాసాలను జతచేయండి.**

| | |
|---|---|
|  | కోతి |
|  | తాబేలు |
|  | కుక్క |
|  | ఎలుక |
|  | |

**7) ఎవరిని నేనెవరిని చెప్పండి. నా చిత్రం గీయండి.**

1) నీటిలో ఉంటాను, నేనసలు నిద్రపోను మొప్పలతో శ్వాసిస్తాను ఎవరిని. నేనెవరిని?

2) నాకు నాలుగు కాళ్ళుంటాయి. మేమే అంటాను, ఆకులు తింటాను ఎవరిని. నేనెవరిని?

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

### సంసిద్ధతా కార్యక్రమం

4వ తరగతి | విషయము: పరిసరాల విజ్ఞానము

పాఠం పేరు: (5) మన చుట్టూ ఉన్న మొక్కలు | కృత్య పత్రము: 5

అంశం/ భావన: రకరకాల మొక్కలు

---

**కీలక భావనలు:**

1) రకరకాల మొక్కలు

2) మనము ఎందుకు చెట్లు పెంచాలి

**అభ్యసన ఫలితాలు:**

1) రకరకాల మొక్కలను వివరించగలుగుతారు

2) పూలు, పండ్లు ఇచ్చు మొక్కలకు ఉదాహారణలు ఇవ్వగలుగుతారు

3) నీటిలో, ఎడారిలో పెరిగే మొక్కలకు ఉదాహారణలు ఇవ్వగలుగుతారు

4) మొక్కలను వర్గీకరిస్తారు

**సంక్షిప్త సారాంశము:**

మన పరిసరాలలో రకరకాల చెట్లు పెరుగుతాయి. మనం కూడా మన ఇండ్లలో, పాఠశాలల్లో, చుట్టు పక్కన మొక్కలు, చెట్లు పెంచుకంటాం. మొక్కలు, చెట్లు అన్ని ఒకే రకంగా ఉండవు. కొన్ని పొట్టిగా, కొన్ని పొడవుగా ఉంటాయి. వాటి ఆకులు, కొమ్మలు కూడా ఒకే రకంగా ఉండవు. కొన్ని చెట్లను అనగా మఱ్రి, వేప, మొదలైన వృక్షాలను వీధుల్లో రోడ్లకు ఇరువైపులా పెంచుతాం. అన్ని చెట్లు అన్ని ప్రాంతాలలో పెరగవు. కొన్ని ఎడారులలో, కొన్ని శీతల ప్రాంతాలలో మాత్రమే పెరుగుతాయి. చెట్ల వలన అనేక రకాల ఉపయోగాలున్నాయి. పూలు, పండ్లు, కలప మొదలైనవి. చెట్ల నుండే లభిస్తాయి. చెట్లు మనకు ఆహారాన్ని, ఆనందాన్ని కలిగిస్తాయి. కొన్ని పెద్ద చెట్లు నీడతో పాటు పండ్లను కూడా ఇస్తాయి.కొన్ని చెట్లు నీళ్ళలో మాత్రమే పెరుగుతాయి.

**1) చిత్రం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**



అ) చిత్రంలో ఏయే పూల మొక్కలు ఉన్నాయి?

------------------------------------------------------------------------

ఆ) ఈ పూల మొక్కలు ఎక్కడెక్కడ నాటవచ్చు?

------------------------------------------------------------------------

**2) చిత్రం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

అ) చిత్రంలోని పండ్లు, కూరగాయలలో మీకు ఏవి ఇష్టం?



------------------------------------------------------------------------

------------------------------------------------------------------------

ఆ) మీగ్రామంలో లభించే పండ్లు, కూరగాయల పేర్లు రాయండి.

------------------------------------------------------------------------

------------------------------------------------------------------------

**3) ఏది పొడవు చెట్టు, ఏది పొట్టి చెట్టో '√' గుర్తుతో గుర్తించండి.**

| **చెట్టు పేరు** | **పొడవుది** | **పొట్టిది** |
|---|---|---|
| 1) వేప చెట్టు | | |
| 2) మల్లె చెట్టు | | |
| 3) తాటి చెట్టు | | |
| 4) గులాబి చెట్టు | | |
| 5) వంకాయ చెట్టు | | |

**4) నీటిలో, ఎడారిలో, నేలపై పెరిగే మొక్కల పేర్లు పట్టికలో రాయండి.**

| నేలమీద పెరిగే చెట్లు | నీటలో పెరిగే చెట్లు | ఎడారిలో పెరిగే చెట్లు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

**5) ఇంట్లో, పాఠశాలలో, రోడ్డు పక్కన నాటే మొక్కల పేర్లు పట్టికలో రాయండి.**

| ఇంట్లో నాటే మొక్కలు | పాఠశాలలో నాటే మొక్కలు | రోడ్డు పక్కన నాటే మొక్కలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

## సంసిద్ధతా కార్యక్రమం

4వ తరగతి — విషయము: పరిసరాల విజ్ఞానము

పాఠం పేరు: (6) ఆకులతో అనుబంధం — కృత్య పత్రము: 6

అంశం/ భావన: రంగు రంగుల ఆకులు

---

**కీలక భావనలు:**

1) రంగు రంగుల ఆకులు
2) ఆకులు రాలడం
3) ఆకులతో ఆకారాలు
4) కంపోస్టు గుంట

**అభ్యసన ఫలితాలు:**

1) ఆకుల మధ్య భేదాలు చెప్పగలుగుతారు
2) ఆకుల ఉపయోగాలను వివరిస్తారు
3) ఆహారంగా ఉపయోగించు ఆకులకు ఉదాహరణలు ఇవ్వగలుగుతారు
4) రాలిన ఆకులను కంపోస్టు గుంతలో వేస్తారు

**సంక్షిప్త సారాంశము:**

మనం మన పరిసరాలలో అనేక రకాల చెట్ల అకులను చూస్తుంటాము. కొన్ని చిన్నవి, కొన్ని పెద్దవి. ఆకుల అంచులు కొన్ని నునుపుగా కొన్ని రంపపు అంచుతో మొనదేలి గుండ్రంగా రకరకాలుగా ఉంటాయి. ఆకుల రంగుల్లో కూడా తేడా ఉంటుంది. చిగురుటాకులు లేత ఎరుపు రంగులో, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో, రాలిపోయే ఆకులు పసుపురంగులో ఉంటాయి. కొన్ని ఆకులు తినటం వలన ఆరోగ్యంగా ఉంటాం. ఆకుకూరలు తినడంవలన ఆరోగ్యంగా ఉంటాము.కొన్ని ఆకులు అలంకరణకు వాడతారు. గోరింటాకు చేతికి పెట్టుకుంటారు. రాలిన ఆకులు తగలబెడితే గాలి కాలుష్యంఅవుతుంది. అందుకోసం కంపోస్టు గుంతను ఏర్పాటు చేసుకొని అందులో వేయాలి. కొద్ది రోజుల తర్వాత అది ఎరువుగా మారుతుంది. కొన్ని ఆకులు మంచి వాసనను కూడా కలిగి ఉంటాయి.

1) ఈ క్రింది చిత్రాలను చూసి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



అ) చిత్రంలోని ఆకుల పేర్లు రాయండి.

-----------------------------------------------------------------------

ఆ) చిత్రంలో ఆకులన్నీ ఒకేలా ఉన్నాయా?

-----------------------------------------------------------------------

**2) చిత్రం చూడండి సమాధానాలు రాయండి.**



అ) మీ పాఠశాలలో రాలిన ఆకులను ఏం చేస్తారు?

-----------------------------------------------------------------------

-----------------------------------------------------------------------

ఆ) రాలిన ఆకులను కాల్చకూడదు ఎందుకు?

-----------------------------------------------------------------------

-----------------------------------------------------------------------

**3) చిత్రంలోని ఆకుల పేర్లు రాయండి.**



1. ..................................................................
2. ..................................................................
3. ..................................................................
4. ..................................................................
5. ..................................................................

**4) తినడానికి ఉపయోగించే ఆకులు, అలంకరణకు ఉపయోగించే ఆకులను '√' గుర్తుతో గుర్తించండి.**

| ఆకుల పేర్లు | తినడానికి | అలంకరణకు |
|---|---|---|
| 1) పూదిన ఆకు | | |
| 2) అరటి ఆకు | | |
| 3) పాలకూర | | |
| 4) గోంగూర | | |
| 5) మామిడి ఆకు | | |

**5) క్రింది పట్టికలో ఆకుల పేర్లు గుర్తించి రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కొ | త్తి | మీ | ర | వే | పా |
| చిం | తా | కు | గూ | తో | ల |
| పు | దీ | నా | గోం | ట | కు |
| వే | ప | మెం | తి | కూ | ర |
| బ | చ్చ | లి | అ | ర | టి |
| మా | మి | డి | తు | ల | సి |
| కొ | త్తి | మీ | ర | వే | పా |

అ) --------------------------------

ఆ) --------------------------------

ఇ) --------------------------------

ఈ) --------------------------------

ఉ) --------------------------------

**6) మీకు నచ్చిన ఆకు బొమ్మగీసి రంగులు వేయండి.**

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

# సంసిద్ధతా కార్యక్రమం

4వ తరగతి | విషయము: పరిసరాల విజ్ఞానము

పాఠం పేరు: (7) మనం ఏమేమి తింటాం | కృత్య పత్రము: 7

అంశం/ భావన: ఆహారం ఎందుకు తినాలి?

---

**కీలక భావనలు:**

1) ఆహారం ఎందుకు తినాలి?

2) మొక్కల నుండి లభించు ఆహారం

3) జంతువుల నుండి లభించు ఆహారం

**అభ్యసన ఫలితాలు:**

1) ఆహారం యొక్క ఆవశ్యకతను వివరిస్తారు.

2) వండి తినే, వండకుండ తినే ఆహార పదార్థాలకు ఉదాహరణలు ఇవ్వగలరు.

3) ఆహార పదార్థాల తయారీని తెలుసుకోవడానికి ప్రశ్నిస్తారు

4) వంట పాత్రల బొమ్మలు గీస్తారు

**సంక్షిప్త సారాంశం:**

ఆహారం వలన మనకు శక్తి లభిస్తుంది. మనం ఆహారంగా తినే కూరగాయలు పండ్లు, దుంపలు వంటివి మొక్కల నుంచి వస్తాయి. అలాగే పాలు, గుడ్లు, మాంసం, వంటివి జంతువుల నుంచి వస్తాయి. కొన్ని ఆహార పదార్థాలను వండి, మరికొన్నింటిని వండకుండా తింటాం. వండడం వల్ల ఆహారం రుచిగా ఉంటుంది. తొందరగా జీర్ణమవుతుంది. అన్ని ఆహార పదార్థాలను ఒకేలాగ వండరు. ఉడకబెట్టడం, వేయించడం, కాల్చడం, ఆవిరిమీద ఉడికించడం ఇలా వివిధ పద్ధతులలో వండుతారు. వండే ముందు కూరగాయలను, ఆకుకూరలను బాగా కడగాలి.

**1) చిత్రం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

అ) మధ్యాహ్న భోజన సమయంలో రవి ఏయే ఆహార పదార్థాలు తిని ఉంటాడు?

-----------------------------------------------------------------------

-----------------------------------------------------------------------

ఆ) పెళ్ళిళ్ళలో తినేవన్నీ రోజూ మనం ఇంట్లో తింటామా? ఎందుకు?

-----------------------------------------------------------------------

-----------------------------------------------------------------------

**2) క్రింది వాటిలో జంతువుల నుంచి, మొక్కల నుంచి వచ్చే ఆహార పదార్థాలను వేరుచేసి రాయండి.**
**(బెండకాయ, టమాట, చికెన్, క్యారెట్, బియ్యం, చేపలు, వంకాయ, గుడ్లు, పాలకూర, మాంసం)**

| మొక్కల నుండి లభించేవి | జంతువుల నుండి లభించేవి |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

**3) జతపరచండి.**

 ఆహార పదార్థాలను వేడిచేయడానికి

 దోశలు వేయడానికి

 అన్నం ఉడికించడానికి

 కూరలు వండడానికి

 ఇడ్లీలు ఉడికించడానికి

4) ఇవ్వబడిన జాబితా నుండి వండి తినేవి వండకుండా తినేవిగా వేరు చేసి రాయండి.

వంకాయ, బత్తాయి, టమాట, జామ కాయ, క్యారెట్,
ఆలు గడ్డ, ఆపిల్, దోసకాయ, నేరేడు పండు, బీట్ రూట్

| వండి తినేవి | వండకుండా తినేవి |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

5. మీ ఇంట్లో అన్నం వండే పాత్ర బొమ్మ గీయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

## సంసిద్ధతా కార్యక్రమం

4వ తరగతి | విషయము: పరిసరాల విజ్ఞానము

పాఠం పేరు: (8) ఆహారపు అలవాట్లు | కృత్య పత్రము: 8

అంశం/ భావన: వివిధ ప్రాంతాల ఆహారపు అలవాట్లు

---

**కీలక భావనలు:**

1) వివిధ ప్రాంతాల ఆహారపు అలవాట్లు

2) వివిధ జంతువుల ఆహారం

3) కలిసి తినడం

**అభ్యసన ఫలితాలు:**

1) వివిధ వయసుల వారికి అవసరమగు ఆహార పదార్థాల గురించి వివరిస్తారు

2) వివిధ ప్రాంతాలలో ఆహారపు అలవాట్లు వేరుగా ఎందుకు ఉంటాయో వివరిస్తారు


3) మంచి ఆహారపు అలవాట్లు పాటిస్తారు

4) కుటుంబ సభ్యులంతా ఎందుకు కలిసి తినాలో వివరిస్తారు

**సంక్షిప్త సారాంశం:**

ఒక ప్రాంతంలో ఆహారపు అలవాట్లు అక్కడ పండే పంటలు, లభించే ఆహార పదార్థాలపై ఆధారపడి ఉంటాయి. కొండ ప్రాంతాల్లో, అటవి ప్రాంతాల్లో నివసించేవాళ్ళు అడవిలో దొరికే రకరకాల దుంపలు, ఉసిరి, తునికి పండ్లు, జామపండ్లు, అల్లనేరేడు పండ్లు, ఉడుగు పండ్లు మొదలైన వాటిని తింటారు. పండుగలు, పెళ్ళిళ్ళ సమయంలో ప్రత్యేకమైన వంటలు వండుకుంటారు. జంతువులకు, పక్షులకు రకరకాల ఆహారపు అలవాట్లు ఉంటాయి. ఇంట్లోని కుటుంబ సభ్యులందరూ కలిసి తినడం అనేది మంచి అలవాటు. వయసును బట్టి ఆహారపు అలవాట్లు మారుతుంటాయి. తినడానికి ముందు కాళ్ళు, చేతులు సబ్బుతో కడుక్కోవాలి. ఆహార పదార్థాలను వృదాచేయరాదు.

1) ఈ క్రింది చిత్రం చూసి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




అ) ఈచిత్రంలో ఎవరెవరు ఏమి తింటున్నారు?

ఆ) మీప్రాంతంలో ఏయే ఆహారపదార్థాలు తింటారు?

**2) చిత్రం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**


రంగయ్య కుటుంబం


సోని కుటుంబం

అ) ఎవరి కుటుంబంలో అందరు కలిసి భోజనం చేస్తున్నారు?

ఆ) ఏరకంగా భోజనం చేయడం మంచిది? ఎందుకు?

ఇ) కుటుంబ సభ్యులందరూ ఎప్పుడెప్పుడు కలిసి తింటారు? ఎందుకు?

**3) ఎప్పుడెప్పుడు ఏ రకమైన వంటలు వండుతారో రాయండి.**

| ప్రత్యేకమైన రోజు | వండే వంటలు / ఆహారపదార్థాలు |
|---|---|
| దసరా | |
| శ్రీరామనవమి | |
| రంజాన్ | |
| క్రిస్టమస్ | |
| పెళ్ళి | |

**4) పట్టికలోని వివరాలు రాయండి.**

| | తినగలిగినవి | తినలేనివి |
|---|---|---|
| చంటిపిల్లలు | | |
| ముసలివాళ్ళు | | |
| ఇతరులు | | |

**5) కొన్ని జంతువులు/ పక్షుల పేర్లు రాసి అవి తినే ఆహార పదార్థాలను రాయండి.**

| జంతువు/ పక్షి పేరు | తినే ఆహారం |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**సంసిద్ధతా కార్యక్రమం**

**తరగతి: 4 విషయం:** **పరిసరాల విజ్ఞానం**

**పాఠం పేరు: మన గ్రామం వర్క్** **షీట్ : 9**

**అంశం/ భావన: గ్రామం**

---

**కీలకభావనలు**

1. గ్రామం
2. స్థానిక సంస్థలు
3. రవాణా సదుపాయం

**అభ్యసన ఫలితాలు**

1. గ్రామంలో గల స్థానిక సంస్థలను గురించి వివరిస్తారు.
2. గ్రామానికి గల రవాణా సౌకర్యాలను వివరిస్తారు.
3. సామాజికసేవా సంస్థల ఉపయోగాలను వివరిస్తారు.
4. పాఠశాల, నీళ్ళ ట్యాంకు వంటి పటాలు గీయగలరు.

**సంక్షిప్త సారాంశము**

కొన్నిచిన్న చిన్న ఇళ్ళు , గుడిసెలు, పెంకుటిళ్ళు, వ్యవసాయ భూములు, తక్కువ జనాభా కలిగిన ఊరిని గ్రామం అంటారు. సాధారణంగా, ప్రతీ గ్రామంలో గ్రామపంచాయతి, బ్యాంకు, పశువులఆసుపత్రి, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పోస్టాఫీసు, గుడి మొదలైనవి ఉంటాయి. మురుగునీటి కాలువలను శుభ్రపరచటం, చెత్తను తీసివేయటం, రోడ్లు మరియు వీధి దీపాల నిర్వహణ, త్రాగునీటిని సరఫరా చేయటం మొదలైన ఎన్నో పనులను గ్రామపంచాయతి చేస్తుంది. గ్రామాలకు రవాణా సౌకర్యాలు ఉంటాయి. గ్రామాలలో వివిధ రకాల పనులు చేసేవాళ్ళు నివసిస్తారు.

**I. సరియైన సమాధానాన్ని సూచించే అక్షరాన్ని బ్రాకెట్లో రాయండి.**

1. **క్రింది వానిలో గ్రామపంచాయతి వుండే ప్రదేశం** ( )

   A) పట్టణం B) నగరం C) గ్రామం D) మెట్రోనగరం

2. **పశువుల ఆసుపత్రి బాధ్యత** ( )

   A) రోడ్లు శుభ్రపరచడం B) పశువుల ఆరోగ్యాన్ని సంరక్షించడం

   C) డబ్బుని దాచడం D) వీధి దీపాల నిర్వహణ

3. మనం ఉత్తరాలను దీనిలో వేస్తాం. ( )

A) పోస్టుబాక్సు B) చెత్తకుండి C) ఆసుపత్రి D) ఎ.టి.ఎమ్


4. బ్యాంకులు మనకు కింది వాటిని ఇస్తాయి ( )

A) విత్తనాలు B) ఋణాలు C) మందులు D) ఉత్తరాలు

5. నీటిని శుభ్రపరచటానికి కింది వానిలో దేనిని కలుపుతారు? ( )

A) క్లోరిన్ B) ఆసిడ్ C) సబ్బు D) బట్టల సబ్బు

## II. జతపరచండి.

| | |
|---|---|
|  | పోస్టుబాక్సు |
|  | పోలియో చుక్కలు |
|  | వాటర్ ట్యాంకు |
|  | గుడి |
|  | వీధి దీపం |

## III. క్రింది ప్రశ్నలకు 1 లేదా 2 వాక్యాలలో జవాబివ్వండి

1. బ్యాంకు మరియు పోస్టాఫీసు మధ్యన గల పోలికలు, భేదాలను రాయండి.

2. మీ గ్రామంలో గ్రామపంచాయతి లేకపోతే ఏమవుతుంది?

3. మీ గ్రామం గురించి తెలుసుకోవటానికి మీ తల్లిదండ్రులను ఏఏ ప్రశ్నలు అడుగుతారు?

4. ఆసుపత్రి చేసే సేవలపై మీ అభిప్రాయాలను ఎలా తెలియచేస్తారు?

5. మీ గ్రామంలో ఉన్న సేవా సంస్థలు ఏవి?

## IV. క్రింది చిత్రాన్ని గీసి, రంగులు వేయండి.

| | |
|---|---|
|  | |

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

## సంసిద్ధతా కార్యక్రమం

**తరగతి: 4 విషయం:** **పరిసరాల విజ్ఞానం**

**పాఠం పేరు: రకరకాల ఇళ్ళు వర్క్** **షీట్ : 10**

**అంశం/ భావన: ఇల్లు అవసరం**

---

**కీలకభావనలు**

1. ఇల్లు అవసరం
2. తాత్కాలిక నివాసాలు
3. ఇళ్ళ పైకప్పులు

**అభ్యసన ఫలితాలు**

1. ఇండ్లలోని రకాలను గుర్తిస్తారు
2. ఇంటి అవసరాన్ని వివరిస్తారు
3. తాత్కాలిక, శాశ్వత నివాసాలకు ఉదాహరణలు ఇస్తారు

**సంక్షిప్త సారాంశము**

మనందరికి నివసించడానికి ఇల్లు అవసరం. ఎండ, చలి, వాన, మరియు దుమ్ము నుండి మనల్ని మనం కాపాడుకోవటానికి ఇళ్లలో నివసిస్తాం. మనలాగే జంతువులు, పక్షులు కూడా వాటి ఇళ్లను నిర్మించుకుంటాయి. గుడిసెలు, పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు, భవనాలు, అపార్టుమెంట్లు ఇలా వివిధ రకాలుగా ఇళ్లు ఉంటాయి. వరదలు, తుఫానులు వచ్చినప్పుడు తాత్కాలిక వసతిని కల్పిస్తారు. వలస వచ్చే ప్రజలు గుడారాలలో నివసిస్తారు. ఇంటి పైకప్పులు ఏటవాలుగా ఉంటే వర్షపు నీరు తొందరగా కిందికి జారిపోతాయి.


### I. కింది చిత్రాన్ని పరిశీలించి, సరియైన చోట టిక్ పెట్టండి.



భవనము    రేకుల ఇల్లు    పూరి గుడిసె



గుడిసె    టెంటు    అపార్టుమెంటు

| | | | |
|---|---|---|---|
|  | పెంకుటిల్లు | భవనము | అపార్టుమెంటు |
|  | గుడిసె | పెంకుటిల్లు | భవనము |
|  | రేకుల ఇల్లు | అపార్టుమెంటు | తాత్కాలిక ఇల్లు |

**II. సరియైన వాటికి సత్యము అని సరికాని వాటికి సత్యము అని రాయండి.**

1. అన్ని ఇళ్లు చూడటానికి ఒకేలాగా ఉంటాయి. ( )
2. బలమైన గాలుల వలన గుడిసెలు కూలిపోతాయి. ( )
3. వలసపోయేవారుతాత్కాలికనివాసాలలోఉంటారు. ( )
4. అపార్టుమెంటులోచాలఫ్లాట్లుఉంటాయి. ( )
5. పైకప్పులుఏటవాలుగాఉంటేవాననీరుతొందరగాజారిపోదు. ( )

**III. క్రింది ప్రశ్నలకు 1 లేదా 2 వాక్యాలలో జవాబివ్వండి.**

1. టెంట్లలో నివసించే వారికి మీరు ఏవిధంగా సహాయం చేస్తారు?

______________________________

______________________________

______________________________

2. పైపులలో నివసించే వారి జీవితాల్ని గూర్చి తెలుసుకోవడానికి మీ నాన్నను ఏఏ ప్రశ్నలు అడుగుతారు?

______________________________

______________________________

______________________________

3. మీ చుట్టుపక్కల ఉన్న ఏవేని 4 రకాల ఇళ్లను తెలుపండి.

______________________________

______________________________

______________________________

IV. మీ చుట్టుపక్కల ఇళ్ల పైకప్పుల వివరాలను క్రింది పట్టికలో రాయండి.

| క్ర. సం. | ఇంటి రకం | ఏటవాలుగా వున్న కప్పు | చదునుగా వున్న కప్పు |
|---|---|---|---|
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |
| 4. | | | |
| 5. | | | |

V. క్రింది చిత్రాన్నిగీసి, రంగులు వేయండి.



# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

## సంసిద్ధతా కార్యక్రమం

**తరగతి: 4 విషయం:** **పరిసరాల విజ్ఞానం**

**పాఠం పేరు: శుభ్రమైన ఇల్లే అందమైన ఇల్లు వర్క్** **షీట్ : 11**

**అంశం/ భావన: ఇళ్ళు – అలంకరణ**

---

**కీలకభావనలు**

1. ఇంటి అలంకరణ
2. ఇంటి పనిని కుటుంబ సభ్యులు పంచుకోవడం

**అభ్యసన ఫలితాలు**

1. శుభ్రమైన ఇల్లు గురించి వివరిస్తారు
2. ఇంటి పరిశుభ్రత గురించి తెలుసుకోవడానికి ప్రశ్నిస్తారు
3. ఇల్లు పరిశుభ్రంగా ఉంచడంలో పెద్దలకు సహకరిస్తారు

**సంక్షిప్త సారాంశము**

ఇంటిని శుభ్రపరచి, వస్తువులను సర్దినప్పుడు మన ఇల్లు అందంగా ఉంటుంది. వస్తువులను చిందరవందరగా పడేస్తే ఇల్లు అపరిశుభ్రంగా ఉండటమే కాకుండా మనకు అసౌకర్యంగా కూడా ఉంటుంది. ఇంటిని శుభ్రంగా ఉంచడానికి ఇంట్లోని చెత్తాచెదారం వంటి వాటిని చెత్తకుండీలో వేయాలి. మనం ఇంటిని శుభ్రంగా వుంచుకోవడానికి మన కుటుంబానికి అవసరమైనప్పుడు సహాయం చేయాలి.

### I. క్రింది చిత్రాలను పరిశీలించి, సరియైన చోట ✓ లేదా ✕ గుర్తునుంచండి.





| | |
|---|---|
|  |  |
|  |  |
|  |  |
|  |  |

**II.** మీ ఇంటిని శుభ్రంగా ఉంచడానికి మీరు చేసే ఏవైనా 4 పనులను రాయండి.

________________________________________________________

________________________________________________________


________________________________________________________

________________________________________________________

________________________________________________________

III. రమేష్ గోపి వాళ్ళ ఇంటికి వెళ్ళాడు. వాళ్ళ ఇల్లు అపరిశుభ్రంగా కనబడింది. ఇంటి శుభ్రత గురించి రమేష్ గోపిని ఏ ఏ ప్రశ్నలు అడిగి ఉంటాడు? గోపి ఏమి సమాధానం ఇచ్చి ఉంటాడు?

IV. క్రింది చిత్రాన్ని గీసి, రంగులు వేయండి.



V. మనం ఏరోజు చెత్తను ఆరోజే శుభ్రం చేయకపోతే ఏమవుతుంది?

VI. శుభ్రమైన ఇల్లే అందమైన ఇల్లు. ఎందుకు?

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

## సంసిద్ధతా కార్యక్రమం

**తరగతి: 4 విషయం:** **పరిసరాల విజ్ఞానం**

**పాఠం పేరు: మట్టితో చేసిన మాణిక్యాలు వర్క్** షీట్ : 12

**అంశం/ భావన: కుండలు, మట్టి పాత్రలు**

---

**కీలకభావనలు**

1. కుండలు, మట్టి పాత్రలు
2. మట్టి బొమ్మలు

**అభ్యసన ఫలితాలు**

1. కుండల తయారీని గురించి తెలుసుకుంటారు
2. మట్టితో రకరకాల పండ్లు, కూరగాయల నమూనాలు తయారు చేస్తారు
3. వినాయకుని విగ్రహాలను మట్టితోనే ఎందుకు తయారు చేయాలో వివరిస్తారు

**సంక్షిప్త సారాంశము**

మట్టితో అనేక వస్తువులను తయారు చేస్తారు. కుండలు, రంజన్లు, పూలకుండీలు, రకరకాల బొమ్మలు మట్టితో తయారు చేస్తారు. మన పూర్వీకులు మట్టితో పాత్రలను తయారు చేసేవారు. ఈ మధ్య కాలంలో మట్టి పాత్రల వాడకం తగ్గింది. బంకమట్టితో కుమ్మరి సారెను ఉపయోగించి కుండలు తయారు చేస్తారు. వినాయక చవితి పండగ కోసం వినాయక విగ్రహాలను మట్టితో, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి వాటితో తయారు చేస్తారు. మనం మట్టి విగ్రహాలనే ఉపయోగించాలి. ఎందుకంటే నీళ్లలో మట్టి త్వరగా కరిగిపోతుంది. మట్టి వలన నీళ్లు కలుషితం కావు. మట్టి పాత్రలలోని నీళ్లు వేసవి కాలంలోచల్లగా ఉంటాయి. మట్టి పాత్రలను వరి, గోధుమ వంటి ధాన్యాలను నిలువ చేయటానికి కూడా ఉపయోగిస్తారు.

**1. మీ ఇంట్లో ఉన్న వస్తువులు వేటితో తయారు చేశారో ఆలోచించి, క్రింది పట్టికను పూర్తి చేయండి.**

| క్ర.సం. | వస్తువు పేరు | అవి వేటితో తయారు చేశారో ✓ పెట్టండి | | | | |
|---|---|---|---|---|---|---|
| | | స్టీలు | ప్లాస్టిక్ | బంకమట్టి | చెక్క | ఇనుము |
| 1. | కుండ | | | | | |
| 2. | బకెట్టు | | | | | |
| 3. | తలుపు | | | | | |
| 4. | చెంచా | | | | | |
| 5. | గేటు | | | | | |

2. క్రింది ప్రశ్నలకు 2 లేదా 3 వాక్యాలలోజవాబివ్వండి.

ఎ) మట్టితో తయారయ్యే పాత్రలకు 3 ఉదాహరణలివ్వండి.

______________________________________

______________________________________

______________________________________

బి) మీ ఇంట్లో ఉన్న మట్టి పాత్రలేవి? వాటిని దేనికి ఉపయోగిస్తారు?

______________________________________

______________________________________

______________________________________


సి) మనం మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే ఎందుకు ఉపయోగించాలి?

______________________________________

______________________________________

______________________________________

3. కింది చిత్రాలను పరిశీలించి మట్టితో చేసిన వాటి కింద టిక్ ట్టండి.

| | | |
|---|---|---|
|  |  |  |
|  |  |  |

4. కింది చిత్రాలను గీసి, రంగులు వేయండి.





## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**సంసిద్ధతా కార్యక్రమం**

**తరగతి: 4 విషయం:** **పరిసరాల విజ్ఞానం**

పాఠం పేరు: రంగురంగుల బట్టలు వర్క్ షీట్ : 13

అంశం/ భావన: దుస్తులలో వైవిధ్యం

---

**కీలకభావనలు**

1. దుస్తులలో వైవిధ్యం
2. కుట్టి, కుట్టకుండా ధరించే దుస్తులు

**అభ్యసన ఫలితాలు**

1. దుస్తులు అవసరాన్ని వివరిస్తారు.
2. గతంలో వాడిన దుస్తులకు, ఇప్పుడువాడే దుస్తులకు తేడాలను వివరిస్తారు.
3. పురుషులు, స్త్రీలు ధరించు దుస్తులను వర్గీకరిస్తారు.

**సంక్షిప్త సారాంశము**

దుస్తులు మనకి ప్రాథమిక మరియు తప్పనిసరి అవసరం. ఎండ, వాన, చలి మరియు దుమ్ముల నుండి మనల్ని మనం కాపాడుకోవటం కోసం దుస్తులను ధరిస్తాము. పిల్లలు, పెద్దలు అందరు వివిధ దుస్తులను ధరిస్తారు. కొందరు రెడీమెడ్ దస్తులను ధరిస్తే మరికొందరు బట్టనుకొని కుట్టించుకొని ధరిస్తారు. వివిధ కాలాలకు అనుగుణంగా ప్రత్యేకమైన దుస్తులను ధరిస్తారు. భిన్న సంప్రదాయాలు, పండుగలు, వివాహాలు మరియు వృత్తులను అనుసరించి రకరకాల దుస్తులను ధరిస్తారు. బట్టలపై రంగులతో వివిధ డిజైన్లను వేస్తారు.

**I. కింది పట్టికను వివరాలతో నింపండి.**

| చిన్న పిల్లలు ధరించే దుస్తులు | మగవారు ధరించే దుస్తులు | ఆడవాళ్లు ధరించే దుస్తులు |
|---|---|---|
| | | |

**II. తప్పు లేదా ఒప్పును రాయండి**

1. చలి నుండి కాపాడుకోవడానికి మనం దుస్తులను ధరిస్తాం. ( )
2. అందరూ రెడీమేడ్ దుస్తులనే కొంటారు. ( )
3. మనం శుభ్రమైన దుస్తులను ధరించాలి. ( )
4. డాక్టర్లు ప్రత్యేకమైన దుస్తులను ధరిస్తారు. ( )
5. చేతిరుమాలును ఉతకాల్సిన అవసరం లేదు. ( )

**III. కొంతమందికి వేసుకోడానికి సరియైన బట్టలుండవు. అలాగే వరదలు, తుఫానులు, అగ్ని ప్రమాదాలు మొదలైన వాటి వల్ల కూడా అన్నీ కోల్పోయిన వాళ్లకు కూడా బట్టలుండవు . ఇలాంటి వాళ్లకు మనం ఎలా సహాయం చేయవచ్చు?**

**IV. కింది ప్రశ్నలకు 2 లేదా 3 వాక్యాలలో జవాబివ్వండి.**

**1. మగవాళ్ల బట్టలకు, ఆడవాళ్ళ బట్టలకు పోలికలు, భేదాలు రాయండి.**

______________________________

______________________________

______________________________

**2. రెడీమేడ్ బట్టలు, కుట్టించుకున్న బట్టలలో నీకు ఏవి ఇష్టం? ఎందుకు?**

______________________________

______________________________

______________________________

3. మీకిష్టమైన బట్టల బొమ్మలను గీసి, రంగులు వేయండి.

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**సంసిద్ధతా కార్యక్రమం**

**తరగతి: 4 విషయం:** **పరిసరాల విజ్ఞానం**

పాఠం పేరు: ఏవేవి ఎక్కడెక్కడ? వర్క్ షీట్ : 14

**అంశం/ భావన: పటాలను అర్థం చేసుకోవడం**

---

**కీలకభావనలు**

1. పటం అర్థం చేసుకోవడం
2. దిక్కులు గుర్తులు
3. పటం గీయడం, బడి, తరగతి గది, వీది, గ్రామం


**అభ్యసన ఫలితాలు**

1. ఇల్లు, తరగతి గది, పాఠశాలకు ఏ దిక్కులో ఉన్నాయో గుర్తులనుపయోగించి పటంలో చూపించగలుగుతారు.
2. దిక్కులను గుర్తుస్తారు.
3. గుర్తుల ఉపయోగంపై ప్రశ్నిస్తారు.
4. తరగతి గది, కాలనీ, గ్రామపటాలను గీస్తారు.

**సంక్షిప్త సారాంశము**

హాయ్, పిల్లలూ! మీ తరగతిగదిని గురించి ఒకసారి ఆలోచించండి. మనమందరం బెంచీల మీద కొన్ని వరుసలలో కూర్చుంటాం. మన తరగతిగదిలోని బెంచీల అమరిక చిత్రాన్నిమనం గీయగలం. చిత్రంలో మనం కూర్చునే చోటును గుర్తించగలం. మనం మన పాఠశాల భవనం, తరగతిగది, మన ఇంటి నుండి పాఠశాలకు వెళ్లే రూట్మ్యాప్, మన గ్రామ పటం మొదలగు పటాలను గీయగలం. మన గ్రామ పటాన్నిపరిశీలించి దానిలో ఉన్నగుడి, చెట్టు, ఆసుపత్రి మొదలైన వాటిని సూచించే సంకేతాలను చూచి అర్థం చేసుకోగలం. సంకేతాలు ఒక చోటు నుండి మరొక చోటుకు వెళ్ళడానికి ఉపయోగపడతాయి.

**I. సరియైన జవాబును సూచించే అక్షరాన్ని బ్రాకెట్లో రాయండి.**





A) గుడిసె B) గుడి C) భవనము ( )




A) పూరి గుడిసె B) బడి C) దుకాణం ( )

 A) బావి B)చేతిపంపు C)కొళాయి ( )

 A) గుడి B) బడి C) ఆసుపత్రి ( )

 A) పోస్టాఫీస్ B) పార్క్ C) గుడి ( )

 A) బడి B) దుకాణం C) పార్క్ ( )

 A) బావి B) పార్క్ C) బోరుపంపు ( )

 A) పార్క్ B) పోస్టాఫీస్ C) బస్సుస్టాప్ ( )

 A) గుడిసె B) పార్క్ C) దుకాణం ( )

**II. మీ తరగతిని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబివ్వండి / సరియైన చోట టిక్ చేయండి.**

1. మీ తరగతిలో ఎంత మంది విద్యార్థులున్నారు?
2. తరగతిలో బ్లాక్ బోర్డు ఎక్కడుంది? ముందువైపున / వెనుకవైపున
3. కుర్చీ ఎటువైపున వుంది? ఎడమవైపున / ముందువైపున
4. టీచరు బల్ల ఎక్కడ వుంది? వెనుకవైపున / ముందువైపున
5. మొదటి వరుసలో కూర్చునే విద్యార్థుల పేర్లు తెలుపండి.

______________________________________


______________________________________

6. రెండవ వరుసలో కూర్చునే విద్యార్థుల పేర్లు తెలుపండి.


______________________________________

______________________________________

**III.** కింద ఇచ్చిన నిత్యా వాళ్ళ పాఠశాల మ్యాపును పరిశీలించండి. బొమ్మలో మాదిరిగా గుర్తులను వుపయోగించి మీ పాఠశాల భవనం మ్యాపును గీయండి. తరగతిగదులను, ద్వారాలను, చెట్లను, పాఠశాల గేటును, సరిహద్దు గోడను, జెండా కర్ర దిమ్మెను మొదలైన వాటిని మ్యాపులో గుర్తించండి.



**IV.** కింద ఇవ్వబడిన రూట్ మ్యాపును పరిశీలించండి. గుర్తుల సహాయంతో రాము వాళ్ళ గ్రామంలో ఏమేమి ఉన్నాయో చెప్పండి, రాయండి.



**రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.**

**సంసిద్ధతా కార్యక్రమం**

**తరగతి: 4 విషయం: పరిసరాల విజ్ఞానం**

**పాఠం పేరు: నీరు – మన అవసరాలు వర్క్ షీట్ : 15**

**అంశం/ భావన: నీటి వనరులు**

---

**కీలకభావనలు**

1. స్థానిక నీటి వనరులు
2. నీటి ఉపయోగం
3. నీటి కాలుష్యం

**అభ్యసన ఫలితాలు**

1. నీటి వనరులను వివరిస్తారు. ఉదాహరణలు ఇస్తారు.
2. నీటి ఉపయోగాలను తెలుపుతారు.
3. నీటి కాలుష్యానికి కారణాలను వివరిస్తారు.
4. నీటిని నిలువచేయు పాత్రల బొమ్మలు గీస్తారు.

**సంక్షిప్త సారాంశము**

వాగులు, వంకలు, కాలువలు, బావులు, చెరువులు, నదుల వంటి నీటి వనరుల నుంచి మనకు నీరు లభిస్తుంది. సాధారణంగా మనం బావులు, కుళాయిలు, చేతిపంపు, కాలువల నుండి నీళ్లను తెచ్చుకొని పాత్రల్లో నిలువ చేసుకొని అవసరాల కోసం వాడుకుంటాం. మనం ఇళ్లలో నీటిని నిలువ వుంచుకోవడం కోసం బిందెలు, కుండలు, బకెట్లు, సిమెంటు తొట్టెలు మొదలైనవి ఉపయోగిస్తాం. తాగడం. బట్టలు ఉతకడం, పాత్రలు కడగడం, స్నానం చేయడం మొదలైన వాటికి నీటిని ఉపయోగిస్తారు. జంతువులు, మొక్కలకు కూడా నీరు అవసరం. నీళ్ళు లేకపోతే మొక్కలు వాడిపోతాయి. మనం పరిశుభ్రమైన నీటినే తాగాలి. నీటిని వృథా చేయకూడదు. నీటిని కలుషితం చేయకూడదు.

**I. క్రింది నీటి వనరుల పేర్లు రాయండి.**







-------------------------- -------------------- ------------------ --------------------- -----------------

**II. సరియైన వాక్యం ఎదుట టిక్ మార్కును ఉంచండి.**

1. మనం పరిశుభ్రమైన నీటినే తాగాలి. ( )
2. మనం నీటిని వృథా చేయవచ్చు. ( )
3. కలుషితమైన నీటిని తాగితే రోగాలు వస్తాయి. ( )
4. మనకు కాలువలు, బావులు, నదులు మొదలైన వాటి నుండి నీరు లభిస్తుంది. ( )
5. నీళ్లు లేకపోతే మొక్కలు ఎండిపోతాయి. ( )
6. మనం నీటిని పొదుపు చేయాలి. ( )
7. మనం నీటిని కలుషితం చేయరాదు. ( )

**III. బొమ్మలు గీసి, రంగులు వేయండి.**

1. మీ ఇంటిలో నీరు నిలువ చెయ్యటానికి ఉపయోగించే పాత్రల బొమ్మలు గీసి, రంగులు వేయండి.

**IV. క్రింది ప్రశ్నలకు 2 లేదా 3 వాక్యాలలో జవాబివ్వండి.**

1. నీటి వనరులకు కొన్ని ఉదాహరణలివ్వండి.

2. మీ ప్రాంతంలో ఏఏ నీటి వనరులున్నాయి?

3. బావినీరు, కుళాయి నీరులలో ఏ నీరు తాగటానికి మంచిది? ఎందుకు?

4. నీటి పొదుపును గురించి తెలుసుకోవడానికి రవి వాళ్ళ టీచరును ఏఏ ప్రశ్నలు అడిగి ఉంటాడో, రాయండి.

**V. జతపరచండి.**



నీటిపొదుపు



నీటి కాలుష్యం



నీటి వృథా



నీటి కరువు

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**సంసిద్ధతా కార్యక్రమం**

**తరగతి: 4 విషయం:** **పరిసరాల విజ్ఞానం**

**పాఠం పేరు: ఊరికి పోదాం వర్క్** **షీట్ : 16**

**అంశం/ భావన: ప్రయాణం**

---

### కీలక భావనలు

1. ప్రయాణం
2. ప్రయాణ సాధనాలు
3. గతంలో ఉన్న వాహనాలు

### అభ్యసన ఫలితాలు

1. రవాణా సాధనాలకు ఉదాహరణలు ఇస్తారు
2. వివిధ రకాల ప్రయాణ సాధనాలను వర్గీకరిస్తారు
3. ఎడారులలో ప్రయాణ సాధనాలను గురించి తెలుసుకోవడానికి ప్రశ్నిస్తారు
4. సురక్షిత ప్రయాణంపై పోస్టరు తయారు చేస్తారు

### సంక్షిప్త సారాంశము

వాహనాలు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రయాణం చేయడానికి ఉపయోగపడతాయి. మనకి వివిధ రవాణా వ్యవస్థలు మరియు వాహనాలు వున్నాయి. వీటిలో కొన్ని నేల మీద ఇంకొన్ని నీటిలో మరికొన్ని గాలిలో ప్రయాణిస్తాయి. ప్రయాణించే దూరము, సమయాన్ని బట్టి వివిధ రకాల వాహనాలను ఉపయోగిస్తాం. దగ్గరగా ఉండే ప్రదేశాలకు నడిచి వెళతారు లేదా సైకిలు, ఆటో, రిక్షా మొదలైన వాహనాలలో వెళతారు. దూర ప్రదేశాలకు బస్సు, కారు, రైలు మొదలైన వాహనాలలో వెళతారు. ఇతర దేశాలకు విమానం మరియు ఓడలలో వెళతారు. రోడ్లు సరిగా లేని గ్రామాలలోని ప్రజలు ఎద్దుల బండి, ట్రాక్టర్లు మొదలైన వాటిలో ప్రయాణం చేస్తారు. కిక్కిరిసిన మరియు ఎక్కువ మంది ఎక్కిన వాహనాలలో ప్రయాణించటం ప్రమాదకరం.

I. క్రింది వాహనాల పేర్లను తెలుపండి.

| | |
|---|---|
|  | ........................................ |
|  | ........................................ |
|  | ........................................ |
|  | ........................................ |
|  | ........................................ |

II. గ్రామాలలో ఉపయోగించే వాహనాల పేర్లను, రాయండి.

1. ............................................................
2. ............................................................

3. ...........................................................


4. ...........................................................

5. ...........................................................

**III. మీరు ప్రయాణించిన వాహనాల పేర్లను రాయండి.**

1. ...........................................................
2. ...........................................................
3. ...........................................................
4. ...........................................................
5. ...........................................................

**IV. క్రింది చిత్రాన్ని పరిశీలించి, పట్టికలో పేర్లను రాయండి.**




| నేల మీద వెళ్ళే వాహనాలు | నీటి మీద వెళ్ళే వాహనాలు | గాలిలో వెళ్ళే వాహనాలు |
|---|---|---|
| | | |

V.  మీకిష్టమైన ఏవేని రెండు వాహనాల బొమ్మలు గీసి, వాటి పేర్లను రాయండి.

VI.  క్రింది చిత్రాలను పరిశీలించి, సురక్షిత ప్రయాణం కింద టిక్ చేయండి.



VII.  కింది చి త్రాలను పరిశీలించండి. మీగ్రామం / పట్టణంలో ఉపయోగించే వాహనాలకు రంగులు వేయండి.



**లెవల్ - 2**

# విద్యా సంవత్సరం 2020-21


| | |
|---|---|
| పాఠం 1 : | కుటుంబ వ్యవస్థ - మార్పులు |
| పాఠం 2 : | ఆటలు - నియమాలు |
| పాఠం 3 : | రకరకాల జంతువులు |
| పాఠం 4 : | జంతువుల జీవనవిధానం, జీవవైవిధ్యం |

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)**

**తరగతి: 4** **విషయం:** పరిసరాల విజ్ఞానం

**పాఠం పేరు:** కుటుంబ వ్యవస్థ - మార్పులు **వర్క్ షీట్: 1**

**అంశం/ భావన:** కుటుంబంలో కొత్త సభ్యులు చేరడం - పెళ్ళి – కుటుంబంలో వచ్చే మార్పులు

---

**కీలక భావనలు :**

- కుటుంబ సభ్యులు
- కుటుంబంలో మార్పులు

**అభ్యసన ఫలితాలు :**

విధ్యార్థులు ......

- పిల్లలు పుట్టడం వలన కుటుంబంలో కొత్త సభ్యులు చేరుతారని తెలుసుకుంటారు.
- పెళ్ళి జరగడం వలన కుటుంబ సభ్యులు చనిపోవడం వలన కుటుంబంలో మార్పులు వస్తాయని గుర్తిస్తారు.
- కుటుంబంలో కొత్త సభ్యులు చేరడం వలన కుటుంబ సభ్యుల పనిలో వచ్చే మార్పులను వివరిస్తారు.

**భావనల అవగాహన :**

కుటుంబంలో చిన్న పిల్లలు పుట్టడం వలన ఎవరికైనా పెళ్ళిళ్ళు జరిగినపుడు కొత్తగా సభ్యులు చేరతారు. ఆదేవిధంగా ఎవరైనా కుటుంబం వదిలి వెళితే ఆయా కుటుంబాలలో మార్పులు వస్తాయి. కుటుంబంలో మార్పులు వచ్చినపుడు వారు చేసే పనుల్లో కూడా మార్పులు చోటు చేసుకుంటాయి.

1. కుటుంబంలో చోటు చేసుకొనే మార్పులకు కారణాలు రాయండి.

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

2. "వివాహాల వల్ల కుటుంబంలో మార్పులు చోటు చేసుకుంటాయి". ఎందువల్ల?

------------------------------------------------------------------------------------------------------------------------------------------------

------------------------------------------------------------------------------------------------------------------------------------------------

------------------------------------------------------------------------------------------------------------------------------------------------

3. మీ చుట్టు పక్కల కుటుంబాలను పరిశీలించండి. బాలబాలికలు చేసే పనుల్లో తేడాలున్నాయా? వాటిని రాయండి.

------------------------------------------------------------------------------------------------------------------------------------------------

------------------------------------------------------------------------------------------------------------------------------------------------

------------------------------------------------------------------------------------------------------------------------------------------------

4. మీ కుటుంబంలోని వారి చిత్రాలను ఒక చార్టుపై గీయండి/ ఫోటో అతికించండి. ఎవరెవరు ఏఏ పనులు చేస్తారో రాయండి.

# స్వీయ మూల్యాంకనం -1

**I. తప్పొప్పులను బ్రాకెట్లో రాయండి**

1. పెళ్ళి కూతురు ఇంట్లో వివాహం జరగడం వలన కుటుంబ సభ్యుల సంఖ్య పెరుగుతుంది. [ ]

2. వందనకు చెల్లి పుట్టడం వలన వాళ్ళ అమ్మ చేసే పనులలో మార్పు వస్తుంది. [ ]

3. కుటుంబ సభ్యులలో ఎవరైనా చనిపోతే కుటుంబ సభ్యుల సంఖ్య తగ్గుతుంది. [ ]

4. వందన ఇప్పుడు విరామ సమయంలో వాళ్ళ అమ్మతో గడుపుతుంది. [ ]

**II. ఈ చిత్రాన్ని పరిశీలించండి. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**



1. వందన వాళ్ళు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు?

-----------------------------------------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------------------------------------

2. వందన, వాళ్ళ నాన్న మరియు నానమ్మ ఆసుపత్రికి ఎందుకు వెళ్ళారు?

-----------------------------------------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------------------------------------

**III. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. చిన్న పాప పుట్టిన తర్వాత వందన వాళ్ళ అమ్మ కొత్తగా చేసే పనులేవి?

-----------------------------------------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------------------------------------

2. మీ ఇంట్లో నీవు మీ అమ్మకు ఎలాంటి పనుల్లో సహాయం చేస్తావు?

-----------------------------------------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------------------------------------

3. రాణి వాళ్ళ అన్నయ్య శ్రీనివాస్ వివాహం జరిగింది కదా! రాణి వాళ్ళ వదిన వచ్చిన తర్వాత వాళ్ళ ఇంట్లో ఎలాంటి మార్పులు జరిగి ఉంటాయి?

-----------------------------------------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------------------------------------

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)**

**తరగతి:** 4 **విషయం:** పరిసరాల విజ్ఞానం

**పాఠం పేరు:** కుటుంబ వ్యవస్థ - మార్పులు **వర్క్ షీట్:** 2

**అంశం/ భావన:** కొత్త ప్రదేశాలకు వెళ్ళడం – కుటుంబాలు నాడు–నేడు–రేపు

---

**కీలక భావనలు :**

- ఉమ్మడి కుటుంబాలు
- వ్యష్టి కుటుంబాలు

**అభ్యసన ఫలితాలు :**

విద్యార్థులు....

- కుటుంబాలన్నీ ఒకేలా ఉండవని తెలుసుకుంటారు.
- కుటుంబంలో మార్పులు రావడానికి గల కారణాలను చెబుతారు.
